# సెయింట్ థెరెస్సా హై స్కూల్ ఆధ్వర్యంలో
# నూతన సంవత్సరానికి గ్రాండ్ వెల్‌కమ్






**చింతకాని, కెరటం న్యూస్**

సెయింట్ థెరెస్సా హై స్కూల్ ఆధ్వర్యంలో పాత సంవత్సరానికి బై బై చెప్తూ...కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ గ్రాండ్ గా సెలబ్రేట్ చేశారు. విద్యార్థులు వెల్‌కవమ్ 2023 ఆకారంలో నిలుచుని చూపరులను అలరించారు. కరస్పాండెంట్, బ్రదర్ స్టీఫెన్, ప్రిన్సిపాల్ బ్రదర్ సంతోష్ ఆధ్వర్యంలో విద్యార్థులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బ్రదర్ సంతోష్ మాట్లాడుతూ 2021. 22 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలని, రాష్ట్రస్థాయి లో కూడా మార్కులు సాధించాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ కరస్పాండెంట్ బ్రదర్ స్టీఫెన్, బ్రదర్ సంతోష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. నూతన సంవత్సరానికి గ్రాండ్ వెల్‌కమ్ పలికారు.

## స్థానిక టాగూర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో
# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు




**వైరా, కెరటం న్యూస్**

స్థానిక టాగూర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను విద్యాసంస్థల చైర్మన్ సంక్రాంతి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత కేక్ కట్ చేసి ప్రారంభించారు.. ఈ సందర్భంగా విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్.. మాట్లాడుతూ 2021. 22 విద్య సంవత్సరంలో పదవ తరగతిలో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలని అదేవిధంగా జూనియర్ కళాశాలలో ఎంపీసీ,బైపీసీ విభాగాలలో రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంకు సాధించారని,డిగ్రీలో యూనివర్సిటీ మార్కులు సాధించిన వారిని ప్రత్యేకంగా అభినందించి ఈ విద్యా సంవత్సరంలో కూడా విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులు సాధించారని ఈ విద్యా సంవత్సరంలో కూడా ఇష్టంతో చదువుకొని రాష్ట్రస్థాయి మార్కులు సాధించాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ సంక్రాంతి సునీత,డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ప్రిన్సిపాల్ సిహెచ్. కృష్ణారావు, ఎన్.ఎస్. ఎస్ పి ఓ లింగారావు, మజీద్, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# పాతవి గతించెను..సమస్తమును క్రొత్త వాయెను..రెవ.ఫాదర్ సంపత్



**భద్రాచలం కెరటం న్యూస్**

చింతకాని మండలం, రామకృష్ణాపురం విచారణ ఆర్.సీ.ఎం చర్చి విచారణ గురువులు రెవ. ఫాదర్ సంపత్, బ్రదర్ సంతోష్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరానికి వెల్‌కమ్ పలుకుతూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ సంపత్ మాట్లాడుతూ కరోనా వలన ప్రతి ఒక్కరూ ఎంతో ఆర్థిక సంక్షోబానికి గురి అయినారని, అవన్నీ తొలగిపోయి ప్రతి కుటుంబంలో శాంతి, సమాధానాలు కలిగి ఉండాలని ఉపదేశమిచ్చారు. నూతన సంవత్సరం అనగా పాతవి గతించెను, సమస్తమును క్రొత్తవాయెను అని, క్రొత్త సంవత్సరం లోని మనం నూతనంగా రూపుదిద్దుకోవాలని అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంచారు, ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



